జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన వామపక్ష కార్పొరేటర్లు

విశాలాంధ్ర - గాజువాక: మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సంపత్ కుమార్‌ను వామపక్ష పార్టీలకు చెందిన 72, 78 వార్డుల కార్పొరేటర్‌లు ఏ.జె.స్టాలిన్, బి.గంగారాంలు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాజువాక అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ప్రజా సమస్యలపై రాజీ లేని పోరు: సీపీఐ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ రాజీ లేని పోరు సాగిస్తోందని సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ స్పష్టం చేశారు. గాజువాక నియోజక వర్గ సీపీఐ సర్వ సభ్య సమావేశం పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్‌లో గురువారం జి.ఆనంద్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి కసిరెడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వాలు ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే సీపీఐ పోరు సాగిస్తోందని అన్నారు. రాష్ట్రంలోని టిడిపి కూటమి, కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వే జోన్ ఏర్పాటు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు జి.ఆనంద్, పల్లెటి పోలయ్య, కేంగువ అచ్యుతరావు, తాండ్ర కనక రాజు, కె.రాజబాబు, కి.పోతన్న, పి.దుర్గారావు, అప్పారి విష్ణు మూర్తి, సోమేష్, మాధవరావు, ఎంఎస్ అప్పారావు, పప్పు అప్పారావు, మహిళా సమాఖ్య నేతలు కె.వనజాక్షి, పిల్లా పద్మ, అప్పారావు, శ్రీ లక్ష్మీ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

విశాలాంధ్ర - విశాఖ: కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చంద్రబాబు, నితీష్ కుమార్ అనే రెండు ఊత కర్రల సాయంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా బడ్జెట్లో రాష్ట్రానికి తగిన విధంగా కేటాయింపులు జరగలేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జీఎస్‌జె అచ్యుతరావు, పాత్రపల్లి చంద్రశేఖర్ విమర్శించారు. మాధవధారలోని సీపీఐ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి నెయ్యల నాగభూషణం అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజలు చాలా ఆశలతో ఎదురుచూస్తున్న నేపథ్యంలో వారి ఆశలను తుంగలోకి తొక్కిందని అన్నారు.

ముఖ్యంగా మూడు దశాబ్దాలుగా విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కావాలని చెప్పి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న నేపథ్యంలో 2019 ఎన్నికల ప్రచార సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తున్నామని ఇచ్చిన హామీని తుంగలోకి తొక్కిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ప్రతిపక్షం వైసీపీ ఏకతాటిపైకి వచ్చి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. ఈనెల 31వ తేదీన సీపీఐ జిల్లా జనరల్ బాడీ సమావేశం అల్లిపురంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో జరుగుతుందని, దానికి పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు శ్రేణులు అందరూ హాజరుకావాలని కోరారు.

ఉక్కును ప్రభుత్వ రంగ పరిశ్రమగా కొనసాగించాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగం లోనే కొనసాగించాలని విశాఖ స్టీల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపడుతున్న రిలే దీక్షలు గురువారం 1260వ రోజుకు చేరుకున్నాయి. స్టీల్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయబోనని ప్రకటించక పోవడం దారుణమన్నారు. రెండు రోజుల క్రితం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఉక్కును ఆదుకునేందుకు నిధులు ప్రకటించక పోవడం దుర్మార్గమన్నారు. ఉక్కును సెయిల్‌లో మెర్జ్ చేసి ఆదుకోవాలని కోరారు. ఏఐటీయూసీ నాయకులు కడిమి రాజబాబు అధ్యక్షతన జరిగిన ఈ దీక్షల్లో నాయకులు ఎ.మసేన్‌రావు, డొక్కా నర్సింగరావు, నరేష్ కుమార్, జి.జయ, తాండ్ర కనక రాజు, డి.దేముడు, గుమ్మడి నరేంద్ర కుమార్, సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్య నారాయణ, కార్మిక సంఘాల నాయకులు దాసరి శ్రీనివాస్, వరసాల శ్రీనివా సరావు, కె.శ్రీనివాసులు నాయుడు, సింహాద్రి, మురళీ కృష్ణ, శివరామ కృష్ణ, జ్యోతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ ఆపరేషన్స్ సెంటర్‌ను సందర్శించిన జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాల సంస్థ ప్రధాన కార్యాలయంలోని సిటీ ఆపరేషన్ సెంటర్‌ను జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా ఏ ఏ సేవలు నిర్వహిస్తున్నారని పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా నగరంలో 500 సీసీ కెమెరాలు 83 జంక్షన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే 84 పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్స్, 50 స్మార్ట్ పోల్స్, 85 అత్యవసర కాల్ బాక్సులు, 10 వి.ఎమ్.డి బోర్డుల ద్వారా సేవలు కల్పిస్తూ జరుగుతుందని, సిటీ ఆపరేషన్ సెంటర్ ఎల్అండ్‌టి, ఫ్లూయింటిగ్రిడ్ నిర్వహణ లో కార్యకలాపాలను 24 గంటలు పర్యవేక్షించడం జరుగుతుందని పర్యవేక్షక ఇంజనీర్ కమిషనర్‌కు వివరించారు. అనంతరం కమిషనర్ సిటీ ఆపరేషన్స్ సెంటర్ ఉద్యోగుల వివరాలు, వారి విధులతోపాటు ప్రతిరోజు ప్రజల నుండి ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి, వాటి పరిష్కరణ పై ప్రజల అభిప్రాయాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు అందిస్తున్న సమాచార వివరాలు, పలు జంక్షన్‌లలో సీసీ కెమెరాల పనితీరుపై ఆరా తీశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు సుబ్బారావు, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం, కృష్ణాపురం పంచాయతీలో ఉన్న స్ప్రింగ్ ఫీల్డ్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్‌కి చట్టం సొంత చుట్టమా తెలపాలని వెంటనే ఈ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. ఇతర మతాల మనోభావాలను అవమానపరిచే విధంగా గాజులు, పువ్వులు, బొట్లు పెట్టుకుని రావద్దంటూ విద్యార్థులపై నిబంధనలను విధించడం తగదన్నారు. అయితే ఈ విషయమై స్థానిక మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు. కొంతమంది బయట వ్యక్తులు కావాలని తమ పాఠశాలపై వ్యక్తిగత స్వలాభం కోసం పాఠశాల యాజమాన్యంపై ఘర్షణకి దిగుతున్నారని దీన్ని ఎట్టి పరిస్థితులలోను విడిచి పెట్టే పరిస్థితి లేదంటూ చట్టం ఎవరికీ చుట్టం కాదని స్కూల్ డైరెక్టర్ ఒక వీడియో విడుదల చేస్తూ పాఠశాల తల్లిదండ్రులయిల గ్రూపుల్లో షేర్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్య అని అన్నారు. పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి పుస్తకానికి 250 రూపాయల చొప్పున వసూలు చేసి క్రిస్టియన్ మతమే పూర్తిగా ఉన్న విద్యను బోధిస్తూ మిగిలిన మతాలను అగౌరవ పరుస్తున్నాడని తెలిపారు. ఈ పుస్తకాన్ని రద్దుచేసి విద్యార్థికి 250 రూపాయలు చొప్పున వసూలు చేసిన సుమారు లక్ష రూపాయలు తిరిగి విద్యార్థులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి కెఎం నాయుడు, పద్మనాభం మండలం బిజెపి యువ మోర్చా అధ్యక్షులు హంస మహేష్, పద్మనాభం పంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంటుబోతు ఎర్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో లండగరువు

విశాలాంధ్ర - సింహాచలం: గ్రేటర్ విశాఖ శివారు గ్రామం 98వ వార్డ్ పరిధిలోని లండ గరువు వాసుల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. పేరుకు గ్రేటర్ పరిధిలో ఉంటున్నా తమ గ్రామానికి ఎలాంటి మౌలిక వసతులు లేవని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింహాచలం, పాత అడవివరం నుండి శొంఠ్యాం రోడ్డు పక్కనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో సుమారు 50 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గ్రామంలో అనేక మంది రైతు వృత్తుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే గ్రామంలో సరైన త్రాగు నీరు, సిసి రోడ్లు, మురుగు నీటి కాలువలు (డ్రైనేజి వ్యవస్థ) లేవు. మున్సిపల్ కుళాయి కనెక్షన్ ఉన్న నీటి సదుపాయం లేదు. నేతలు తమ గురించి పట్టించుకోకుండా గాలికి వదిలేసారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులకొకసారి మంచినీటి ట్యాంకర్ వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఇంటిలో వాడిన నీరు ఇళ్ల ముందు మురుగుగానే వుంటోంది. దీంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. గ్రామస్తులు అనేక రోగాల పాలౌతున్నారు. నాయకులు ఎన్నికల సమయంలో మీ గ్రామానికి అది చేస్తాం, ఇది చేస్తాం అని కల్లబొల్లి ప్రసంగాలు చేసి ఓట్లు దండుకుని వెళ్లిపోతున్నారే తప్ప తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వార్డు పరిధిలో లండగరువు, అడవివరం, విజినిగిరిపాలెం గ్రామాలలో సర్వే చేయగా నేల బావులు సుమారుగా 20 ఉన్నాయి. అయితే ఇవి చాలా ప్రమాదకరంగా మారాయి. పూర్వం నుండి ఈ నేల బావులు నుంచి పంటలు పండించే పొలాలకు నీరు అందుతుంది. రానురాను జనాభా పెరుగుదల వలన ఇవి చాలా ఇబ్బందికరంగా మారాయి. ఉదయం లేచినది మొదలు పొలాలకు వెళ్లే రైతులు, పశువులను మేపే కాపరులు, పాఠశాలకు వెళ్ల బాలబాలికల నుండి పెద్దల వరకు ఈ నేలబావుల వెంబడే ప్రయాణం సాగించాలి. పొరపాటున కాలు జారితే ప్రాణ గండమే. గతంలో ఇద్దరు గృహిణిలు చేదతో నీరు తోడుచుండగా కాలు జారి మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

జీవీఎంసీ సిబ్బంది అతి...!

మురుగు కాల్వపై అడ్డంగా చెక్క బల్ల వేసి రాళ్లు పెట్టిన వైనం..!

విశాలాంధ్ర - విశాఖపట్నం: స్థానిక శివాజీ పాలెం ఆరుకొళాయిలు జంక్షన్ సమీపంలో వున్న కారుషెడ్ వీధిలోని మురుగు నీరు ప్రవహించే కాలువపై జీవీఎంసీ సిబ్బంది అడ్డంగా చెక్క బల్ల వేసి రాళ్లు పెట్టడంపై స్థానికులు మండిపడుతున్నారు. వీధి కాలవలో ఎంగిలి నీళ్లు వేస్తున్నారనే నెపంతో కాల్వలు తీసేందుకు వచ్చిన సిబ్బంది ఈ విధంగా చేసారని స్థానికులు చెబుతున్నారు. నిజానికి వీధులు తుడిచే సిబ్బంది, కాల్వలు తీసి శుభ్రం చేసే సిబ్బంది అదే విధంగా చెత్తలు తీసుకు వెళ్లే సిబ్బంది ప్రతిరోజు రాకపోవడం వలనే ఈ ఇబ్బందులు వస్తున్నాయని స్థానికులు అంటున్నారు. ఎన్నిసార్లు చెప్పినా ఇక్కడి జీవీఎంసీ సిబ్బంది తీరు మాత్రం మారడం లేదని సకాలంలో విధుల్లోకి రాకుండా వీధులను అపరిశుభ్రంగా వదిలేస్తున్నారని, ఎవరైనా స్థానికులు ప్రశ్నించినా వారిపట్ల జీవీఎంసీ సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అదే విధంగా స్థానికంగా అదే వీధిలో వున్న ఒక గ్రూప్ హౌస్‌లో నివాసం ఉంటున్న కొందరు చెత్తలలో పడివుండే ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి మూటలుగా కట్టి నివాస గృహాల సముదాయాల మధ్య ఉంచి వాటిని అమ్ముకుంటూ సొమ్ములు చేసుకుంటున్నారు. నివాస గృహాల మధ్య చెత్తలలో వుండే ప్లాస్టిక్ వ్యర్థాలను ఉంచడం వలన దుర్వాసన దోమల బెడద ఎక్కువ అయినా పట్టించుకోని జీవీఎంసీ సిబ్బంది ఈ మురుగు కాలువ విషయంలో అతి చేయడం పట్ల స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర - తగరపువలస: తగరపువలస దగ్గరలోని వలందపేట జాతీయ రహదారిపై బుధవారం రాత్రి 10 గంటలకు ఘోరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో రోడ్డు పక్కనే ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొంది. ప్రమాదం జరిగిన సమయంలో చినుకులు పడడంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు అద్దం సరిగా కనిపించక పోవడంతో వ్యాన్ ఓవర్ టేక్ చేయబోయే సమయంలో ఈ ప్రమాదం జరిగింది. పలువురు ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. సకాలంలో పోలీస్‌లు ప్రమాద స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన ప్రయాణికులను చికిత్స కొరకు సంగివలస వద్ద ఉన్న ఎన్నారై హాస్పిటల్‌కు తరలించారు.

గ్రామాల్లో ఆర్డీవో పర్యటన

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో భీమిలి ఆర్డీఓ హుస్సేన్ గురువారం మూడు గ్రామాల్లో పర్యటించారు. అందులో భాగంగా ఎన్టీఆర్ పురం రెవెన్యూ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొరకు కేటాయించిన స్థల పరిశీలన చేశారు. అనంతరం గంభీరం గ్రామంలో సర్వేనెంబర్ 149కు సంబంధించి వెబ్ ల్యాండ్‌లో ఫ్లాట్ ఓనర్స్ దరఖాస్తు చేసుకున్న స్థలాలు పరిశీలించి, కుసులవాడ సర్వే నెంబర్ 55/6, 7 వివాదాస్పద భూములు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హేమంత్ కుమార్, మండల సర్వేయర్ రాజేష్, వీఆర్వో దేవరాజ్, విలేజ్ సర్వేయర్ దేవి, నరేష్ రోహిత్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు ముత్తాబత్తులపై కేసు నమోదు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విదసం పోరాట ఫలితంగా సిరిపురం సాంఘిక సంక్షేమశాఖ భూమి ఆక్రమణదారుడు ముత్తాబత్తుల రత్న కుమార్‌పై పోలిసు కేసు నమోదు అయిందని ఆ సంఘ కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. మే 28వ తేదీన సదరు రత్న కుమార్ ట్రేస్ పాస్‌కి పాల్పడితే నెల 20 రోజులు గడిచినా కేసు నమోదు కాకపోవడంతో సోమవారం గ్రీవెన్స్‌లో విదసం ఫిర్యాదు చేయడంతో జాయింట్ కలెక్టరు మయూర్ అశోక్ సాంఘిక సంక్షేమశాఖ అధికారులను మందలించారన్నారు. గ్రీవెన్స్ ఫిర్యాదు కాపీతో డీసీపీ 1 కేసు నమోదు ఆలస్యానికి కారణాలపై అధికారులు నిలదీయ దంతో ఇక గత్యంతరం లేక మూడవ పట్టణ పోలీసులు 188/2024 నంబరుతో ఐపిసి 447 సెక్షన్ కింద కాకినాడకు చెందిన రత్న కుమార్‌పై కేసు నమోదు చేశారని వెంకటరావు తెలిపారు.

గీతంలో ఘనంగా విజేతల దినోత్సవం

విశాలాంధ్ర - మధురవాడ: దేశంలోని ప్రముఖ డీమ్డ్ విశ్వ విద్యాలయాలలో ఒకటిగా పేరొందిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రికార్డు స్థాయిలో 1200 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంతో పాటు ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాలలో సహితం ఉన్నత విద్యాభ్యాసానికి ప్రవేశాలు సాధించడంతో ఎచీవర్స్ డే పేరిట గురువారం విజేతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను ఉద్యోగస్తులుగా ఏటా అందిస్తున్న ఘనత గీతం విశ్వవిద్యాలయందేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ ఐటి సంస్థ టెక్ మహేంద్ర వైస్ ప్రెసిడెంట్ ఎమ్.నాగార్జున, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధిపతి కె.వి.ఉమాదేవి, విశాఖ కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ వంశీకిరణ్ సోమయాజుల, గీతం వివిధ విభాగాల డీన్‌లు పాల్గొన్నారు.

వడ్డీ రహిత రుణం మంజూరు చేయాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఉక్కుకు నిరాశే ఎదురైందని సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యవర్గ సభ్యులు జి.ఆనంద్ అన్నారు. కొన్ని రాష్ట్రాలకు లక్షల కోట్ల రూపాయలు వడ్డీ రహిత రుణంగా ఇచ్చిన కేంద్రం ఉక్కు కర్మాగారానికి మొండి చెయ్యి చూపించడం సరైంది కాదన్నారు. రూ.8 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణం మంజూరు చేసి ఉక్కును ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఐటిఐతో మెండుగా ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర - పెందుర్తి: సాంకేతికత, పారిశ్రామికీకరణ పెరుగుతున్న నేటి కాలంలో యువతకు ఐటిఐతో మంచి ఉపాధి అవకాశాలు లభ్యమౌతాయని వేపగుంట - లక్ష్మీపురం రోడ్డులో గల జవహర్ లాల్ నెహ్రూ ఐటిఐ ప్రిన్సిపాల్ మేడిశెట్టి ఈశ్వరరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐటిఐ పూర్తి చేసిన యువకులకు స్టీల్ ప్లాంట్, షిప్ యార్డ్, డాక్ యార్డ్, ఎన్ఏడి, ఎన్ఎస్‌టిఎల్, హెచ్‌పీసీఎల్, తదితర ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ ఐటిఐలో ఈ ఏడాదికి గాను అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఈ ఏడాది ఎలక్ట్రీ షియన్, ఫిట్టర్, వెల్డర్, ట్రేడులకు అనుమతి లభించిందన్నారు. ఇతర వివరాలకు 9393121293ను సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ ఈశ్వరరావు కోరారు.

సింహాద్రినాధునికి బంగారు హారం విరాళం

విశాలాంధ్ర-గోపాలపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి 000-015-000 గ్రాముల బంగారు హారాన్ని, 000-738-000 గ్రాముల వెండి అష్టలక్ష్మి వెండి బిందెను మేడపాటి వరాహాల రెడ్డి అనే భక్తుడు విరాళంగా ఈవో శ్రీనివాసమూర్తి, సహాయ ఇఒ ఆనంద్ కుమార్, అర్చకులు రమణ మూర్తి సీతారామాచార్యులకు అందజేశారు. స్వామివారి ప్రత్యేక దర్శనం, వేదపండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డిడి రూపేణావిరాళం ఇచ్చినా సంబంధిత అధికారి వద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని అధికారులు తెలిపారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్నదానం నిర్వహించటం జరుగుతుంది. దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్న 9491000635 నెంబర్‌కు సంప్రదించవచ్చు లేదంటే నేరుగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వారిని సంప్రదించగలరని కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగ దారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ
(A.P. STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, VIJAYAWADA)
F.A.No. 69/2024
(Between)
1. డా॥ పిన్నమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు ఇతరులు
- ఫిర్యాదుదార్లు (Appellants)
And
1. శ్రీ దాసరి లక్ష్మణ రావు
2. శ్రీమతి. సానబోయిన శివ కుమారి
- ప్రతివాదులు (Respondent)
టు
1. శ్రీ దాసరి లక్ష్మణ రావు, తండ్రి (లేటు) శేషారావు, హిందువు, వయస్సు 73 సం.లు, నివాసము : డోర్ నెం.49-8-16, సింహగిరి టవర్స్, సెల్లార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
2. శ్రీమతి. సానబోయిన శివ కుమారి, భర్త గోపాల రావు, హిందువు, వయస్సు 41 సం.లు, నివాసము: డోర్ నెం.49-8-16, సింహగిరి టవర్స్, సెల్లార్ యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా ఎదురు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.
నోటీసు (Notice)
పై ఉదహరించిన అప్పిలెంట్స్, వినియోగ దారుల ఫోరమ్ సి.సి.సంఖ్య 217/2020 యందు ఉత్తర్వుల పై అప్పీల్ ఎఫ్.ఎ.నెం.69/2024 (F.A.No.69/2024)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ (A.P.State Consumer Disputes Commission, Vijayawada) యందు Appeal FA.69/2024 చేసియున్నారు. అప్పీల్‌లో తమకి నోటీసు పంపియున్నారు. కానీ తమరికి అవి ముట్టలేదు. అందువలన ఈ నోటీసును ఇవ్వమని పై కమిషన్ వారు ఉత్తర్వులు జారీ చేసినారు.
పై అప్పీలు ఎఫ్.ఎ.నెం.69/2024 (F.A.No.69/2024), తేది : 12-08-2024 మీయొక్క హాజరు కోసం వాయిదా వేసి యున్నారు. కావున తేది. 12.08.2024 మీరు కానీ, మీ యొక్క న్యాయవాది కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ ఎదుట హాజరు అయి తమరి యొక్క వాదనలు వినిపించుకోగలరు. అట్లులేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ (A.P. State Consumer Disputes Commission, Vijayawada) వారు అప్పీలును ఏకపక్షంగా విచారించెదరు.
(శ్రీ వినియోగదారుల ఫోరమ్ వారి ఉత్తర్వుల ప్రకారం) వాయిదా తేదీ 12.08.2024
సం /- చల్లా గుణరంజన్, ఎస్.వి.ఎస్.ఎస్. శివరామ్, కూరేటి శ్రీనివాసరావు, కౌన్సెల్ ఫర్ అప్పీలెంట్స్. మంగళగిరి - 522503. సెల్ నెం. 8885886659
మంగళగిరి, తేది : 25-7-2024

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజీ : 2
శుక్రవారం 26, జూలై, 2024

ప్రభుత్వ స్థలాలను చదును చేస్తున్న జెసిబిలు

అక్రమ స్థలాలు విషయంలో రచ్చకెక్కిన పంచాయతీ

విశాలాంధ్ర - ఆనందపురం: ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా సరే ప్రభుత్వ స్థలాలను అబ్జా చేసి ఇష్టానుసారం వారి యొక్క వంతం నెగ్గించు కుంటున్నారు. స్థలాలు చదును చేసి కొండ ప్రాంతాన్ని ఆక్రమించుకు ంటున్నారు వివరాల్లోకి వెళ్తే అక్రమ ఇళ్ల స్థలాల విషయమై గురువారం ఆనందపురం పోలీస్ స్టేషన్‌కు వెళ్ళింది. గురువారం సాయంత్రం రాజకీయ పలుకుబడితో పొడుగు పాలెం గ్రామానికి చెందిన బంటుపల్లి శంకర్రావు అక్రమ నిర్మాణానికి పాల్పడగా, ఆనందపురం గ్రామానికి చెందిన నడిపూరి సురేష్ జెసిబి ఓనర్ తాను ఇల్లు నిర్మాణం చేపడతామని చెరో జెసిబి లతో పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న స్థానికులు వీరిద్దరికీ గతంలో ఈ కొండ ప్రాంతంలో అక్రమ ఇల్లులను కలిగి ఉన్నారని మరలా రెండు దఫా అక్రమ నిర్మాణాలు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. మీకు దిక్కున చోట చెప్పుకొండని బెదిరించడంతో ఆక్రమ స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు ఈ మేరకు ఇన్చార్జ్ విఆర్ఓ గొట్టిపల్లి వీఆర్వో సుమిత్ర, ఆనందపురం వీఆర్ఏ అప్పలరాజు సంఘటన స్థలానికి చేరుకొని రెండు జెసిబిలను అదుపులోకి తీసుకున్నారు. ఆనందపురం సురేష్ జెసిబి ని తీసుకొని పరార్ అవడానికి ప్రయత్నించారు. మరో జెసిబి ఓనర్ అయిన పాలవలస కృష్ణ రెండు జెసిబిలను అదుపులోకి తీసుకుంటేనే తాము స్టేషన్కు వస్తామని ఎదురు తిరిగారు. దీంతో రెవెన్యూ అధికారులు రెండు జెసిబిలపై ఆనందపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో గల కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి చేరాలని, చదువే

కాకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా నైపుణ్యత పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్న రాజు, సెక్రటరీ సత్తిబాబు, సీనియర్ నాయకులు వర్రే రాంబాబు, పావడ రమణమూర్తి, వీర మహిళ ఇందిరా ప్రియదర్శిని, సూరిశెట్టి పెంటారా, డివి సూరిబాబు, బొడ్డ సన్యాసి, మల్లా రాము, ఈశ్వరరావు, భాగ్యలక్ష్మి, జాన్ రమేష్, దాలయ్య, ఏటిఎన్ మూర్తి, వర్రీ అప్పారావు, కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో తొలిసారిగా అరుదైన ఆర్థోపెడిక్ సర్జరీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశాఖపట్నంలోని అపోలో హాస్పిటల్స్‌లో ప్రొఫెసర్, హెచ్వోడి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ అరుదైన సున్నితమైన భుజం ఆర్థోస్కోపీ శస్త్రచికిత్స (రీజెనెటెన్ ఇంప్లాంట్‌తో రోటేటర్ కఫ్ రిపేర్) నిర్వహించారు. 30 ఏళ్ల మగ రోగి భుజంలో నొప్పి బలహీనతతో 6 నెలల నుండి చికిత్స పొందుతున్నప్పటికీ ఫలితం లేకపోయింది. అతనికి ఎంఆర్ఐ స్కానింగ్ చేసిన తర్వాత రొటేటర్ కఫ్ చీలికను నిర్ధారించారు.

డాక్టర్ ఖాన్ రొటేటర్ కఫ్ రిపేర్ చేసి, ఆ తర్వాత బయో ఇండక్టివ్ రీజెనెటెన్ ఇంప్లాంట్‌ని పంపించి చికిత్స చేశారు. స్టాండర్డ్ రిపేర్‌తో పోలిస్తే నొప్పి తగ్గడానికి సాధారణ కార్యకలాపాలకు వేగంగా తిరిగి రావడానికి ఈ శిక్ష ఈ చికిత్స బాగా ఉపయోగపడుతుందని డాక్టర్ తెలిపారు. రోగి బాగా కోలుకున్నారని, 24 గంటల్లో డిశ్చార్జ్ చేశామని చెప్పారు. ఈ సందర్భంగా రోగి, అతని కుటుంబం డాక్టర్ ఖాన్ అపోలో హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

తొలి తక్కువ కార్బన్ 'గ్రీన్' జింక్ ఇకోజెన్‌ను విడుదల చేసిన హిందూస్థాన్ జింక్

విశాలాంధ్ర- విశాఖపట్నం: హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ (ఎన్ఎస్ఈ: హింద్ జింక్), భారతదేశపు అతి పెద్ద మరియు ప్రపంచంలో రెండవ అతి పెద్ద సమీకృత జింక్ ఉత్పత్తిదారు ఇకోజెన్, దీని తక్కువ కార్బన్ 'గ్రీన్' జింక్ బ్రాండ్ ను ఈ రోజు విడుదల చేసింది. ఎస్ అండ్ పి అంతర్జాతీయ సి ఎస్ ఏ ప్రకారం ప్రపంచంలోనే అత్యంత సుస్థిరమైన లోహాలు మైనింగ్ కంపెనీగా గుర్తించబడిన, కంపెనీ ఆసియాలో మొదటి తక్కువ కార్బన్ 'గ్రీన్' జింక్ ఆఫరింగ్ ను తమ కస్టమర్స్ కు ప్రపంచవ్యాప్తంగా అందిస్తోంది.

కేంద్రబడ్జెట్‌పై సీపీఎం నిరసన

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో ఆంధ్రరాష్ట్రానికే కాకుండా ఉత్తరాంధ్రకు తీవ్ర ద్రోహం చేసిందని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో మద్దిలపాలెం మార్కెట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి గంగారావు పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి గత 11 ఏళ్ళ నుండి ద్రోహం చేస్తున్నా రాష్ట్రంలో ప్రధాన రాజకీయపార్టీలు నోరుమెదపక పోవడాన్ని తప్పుపట్టారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో కలుపుతామని ప్రకటన చేయకపోగా స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన వర్కింగ్ క్యాపిటల్‌కు 5000 కోట్లు నిధులు కేటాయించలేదన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన 7 జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ క్రింద నిధులు కేటాయింపులు లేవన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.మణి, జోన్ కమిటీ సభ్యులు పి.వెంకటరావు, కె.కుమారి, నాయకులు కె.ఎం.కుమార్‌మంగళం, అనపర్తి అప్పారావు, జె.ఆర్.నాయుడు, వెంకటరావు, వైకుంఠరావు, తులసీరాం, విజయ, నాగేశ్వరరావు, త్రినాథం తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి మొండిచేయి చూపించిందని ముఖ్యంగా ప్రభుత్వ రంగ

సంస్థలన్నిటిని ప్రైవేట్ పరం చేసే ఉద్దేశంతోనే ఈ బడ్జెట్ కనబడుతుందని సీపీఎం నాయకులు అన్నారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రాష్ట్ర పురోగతికి బడ్జెట్లో ఎటువంటి గ్రాంట్లు గాని నిధులు గాని విడుదల చేయకపోవడం అన్యాయమని విశాఖ జిల్లా కమిటీ సభ్యులు ఆర్ఎస్ఎన్ మూర్తి అన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రవ్వ నర్సింగరావు సిపిఎం పార్టీ జోన్ కమిటీ నాయకులు ఎస్ అప్పలనాయుడు నెలత్ రాము, పెంట్రాజు, రేసు నరసింహారావు,ఈశ్వరరావు, పంపాను సూర్యనారాయణ, జీర్చారావు తదితర కార్మికులు పాల్గొన్నారు.

పెందుర్తి: ఉత్తరాంధ్రకు ముఖ్యంగా విశాఖకు మరింత అన్యాయం చేసేదిగా కేంద్ర బడ్జెట్ ఉందని సిపిఎం ఆరోపించింది. కేంద్రబడ్జెట్‌ను నిరసిస్తూ పెందుర్తి రైతు బజార్ వద్ద ఆ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టాయి.

కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఏపీకి నిధులు పెంచాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రమణి, అప్పలనాయుడు మాట్లాడుతూ కేంద్ర ఆర్థికమంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ పేరును పలుసార్లు ప్రస్తావించినప్పటికీ నిధులు కేటాయింపులో అన్యాయం చేసారని విమర్శించారు. ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతున్నా, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విరమిస్తున్నట్లు హామీ ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. ఎన్నాళ్ల నుండో ఊరిస్తున్న రైల్వే జోన్, మెట్రో రైల్, విద్యా సంస్థలు, గిరిజన, పెట్రో యూనివర్సిటీలు ఏర్పాటు వంటి అంశాల మాటే లేదని ఆక్షేపించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి పేకేజీ ఎంత ఇస్తారో చెప్ప లేదని, రాజధాని అమరావతికి 15 వేల కోట్ల రూపాయలు ప్రపంచబ్యాంకు ద్వారా అప్పులు ఇప్పిస్తామని మంత్రి పేర్కొనటం వల్ల రాష్ట్రానికి, రాజధానికి మేలు జరగదు. సరికదా మరింత ఆర్థిక సంక్షోభంలోకి రాష్ట్రం నెట్టబడుతుందని సిపిఎం నేతలు పేర్కొన్నారు.

జీవీఎంసీ కమిషనర్‌తో రాజ గౌడ భేటీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జీవీఎంసీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న సంపత్ కుమార్ ను ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజ గౌడ్ యాత మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. 98 వార్డుల్లో కూడా డ్రైనేజ్ సమస్యను పూర్తిగా మెరుగువరచాలని, మంచినీటి కొరత లేకుండా చూడాలని, ముఖ్యంగా దక్షిణ నియోజకవర్గంలో ప్రజలు కాలుష్యంతో శతమవుతమవుతున్నారని కాలుష్యాన్ని తగ్గించేందుకు తగు విధమైన చర్యలు జీవీఎంసీ తీసుకోవాలని కోరారు. అదే విధంగా వర్షాలు పడితే చిన్న వర్షాలకి కూడా ముంపునకు గురవుతున్న దక్షిణ నియోజకవర్గం లో డ్రైనేజీ సమస్యను కూడా పూర్తిగా తీసుకొని కొత్త కాలువలు నిర్మాణం చేపట్టాలని, కోరడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటారని తక్షణమే అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు చెప్పారు.

టౌన్ ప్లానింగ్‌లో పదోన్నతులు కల్పించండి

మంత్రికి, డైరెక్టర్‌కు అసోసియేషన్ నేతలు వినతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రవ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, భాగంలో ఉన్న ఉద్యోగులకు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పదోన్నతులు కల్పించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర టౌన్ ప్లానింగ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే.వెంకటేశ్వరరావు సారధ్యంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణకు, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఆర్.విద్యుల్లతకు వినతిపత్రం అందజేశారు. వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలకు టిపిబివోలుగా పదోన్నతి కల్పించాలని, టీపీవోలకు అసిస్టెంట్ డైరెక్టర్లుగా, అసిస్టెంట్ డైరెక్టర్లను డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి కల్పించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించి వెంటనే ఫైల్ సిద్ధం చేయాలని డైరెక్టర్‌ను ఆదేశించారన్నారు. రాష్ట్రంలో పట్టణ ప్రణాళిక విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు సిబ్బంది అంకితభావంతో పని చయాలని ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ టౌన్ ప్లానింగ్ అధికారులను కోరారు. నిర్మాణదారులకు వెంటనే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని, ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వెంట వెంటనే ఆన్లైన్లో ప్లాన్ మంజూరు చేయాలని మంత్రి ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాల పర్యటనకు వచ్చినప్పుడు తాను నేరుగా దరఖాస్తుదారులతో మాట్లాడుతానని, దరఖాస్తుదారులు ఇబ్బంది పడితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేశారు. మంత్రిని, డైరెక్టర్‌ను కలిసిన వారిలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు హరి దాసు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు జయరాం, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వెంకటరావు, పి.నాయుడు, అరుణవల్లి తదితరులు ఉన్నారు.

కల్తీమద్యంతో ప్రాణాలు కోల్పోతున్న యువత

విశాలాంధ్ర - భీమిలి: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుణ్యమా అని సొంత డిస్టరీలలో తయారు చేసిన కల్తీ మద్యం తాగి యువత ప్రాణాలు గాలిలో కలసి పోతున్నాయని దీనిపై ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చెపట్టాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మాట్లాడారు. ప్రజా సేవకోసం రాజకీయాల్లోకి వచ్చే నాయకులను చూసాము గాని, ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేసే పాలకులను జగన్మోహన్ రెడ్డి నుండే ప్రస్థానం మొదలయిందని అన్నారు. ఆస్తులు కూడబెట్టుకోవడమే ధ్యేయంగా కల్తీ మద్యం తయారీ కేంద్రాలను అనుచరగనంతో రెడీ చేసి ప్రజల మధ్యకు వదిలారని అన్నారు. మద్యంలో వాడిన అధిక కణాలు ఉండే స్పిరిట్ కారణంగా యువత పూర్తిస్థాయి స్పృహ కోల్పోయి ప్రాణాలు పోగొట్టు కుంటున్నారని అన్నారు. అంతే కాకుండా విచ్చలవిడిగా డ్రగ్స్, మత్తు పదార్థాలు వాడకం కూడా యువత ప్రాణాలు పోవడానికి కారణమని అన్నారు. తాగినమత్తులో ఎన్నో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. జగన్ రెడ్డి పుణ్యమా అని ప్రాణాలు కోల్పోతున్న యువత యొక్క తల్లిదండ్రుల కడుపుకోతకు, కుటుంబ సభ్యుల ఆర్తనాధాలకు జగన్ రెడ్డి బాధ్యులు కావలసి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉండే ఏ రాజకీయ నాయకుడికి లేని దుర్బుద్ధి జగన్ రెడ్డికి ఉందని ఆ ఫలితమే నేడు యువత ప్రాణాలు కోల్పోవడానికి కారణమని అన్నారు.

రైతుల పోరాటానికి టిడిపి నాయకులు సంఘీభావం

విశాలాంధ్ర - పీఎం పాలెం: భూములు కోల్పోయిన రైతుల పోరాట శిబిరం గురువారం కొనసాగింది. ఈ శిబిరంలో స్థానిక టిడిపి నాయకులు గరే గురునాథ్, రెడ్డి సత్యనారాయణ పాల్గొని సంఘీభావం తెలియజేశారు. విశాఖ జిల్లా పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు గారె గురునాథ్ మాట్లాడుతూ 2014లో అప్పటి టిడిపి హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా సినిమా ఇండస్ట్రీస్ వారు బక్కన్నపాలెం, రెవాళ్ళ పాలెం, కొమ్మాది రైతుల వద్ద భూములు తీసుకొని హుదూద్ ఇళ్ల నిర్మాణాలను చేపట్టిందన్నారు. వాటిని గత వైసిపి ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా వారిని అధోగతి పాలు చేశారని ఆయన అన్నారు. భూములు కోల్పోయిన స్థానిక రైతులకు న్యాయం చేయకుండా గత వైసిపి ప్రభుత్వం ఎక్కడో ఉన్న ఉత్తర నియోజక వర్గంలో ఉన్న వారికి ఇల్లు మంజూరు చెయ్యడం దుర్మార్గపు చర్యలు అని మండి పడ్డారు. ఇప్పటికే భూములు కోల్పోయిన రైతుల సమస్యను స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వద్దకు తీసుకొని వెళ్ళమని దీనిపై ఆయన స్పందించి రైతులకు తగిన న్యాయ్యని అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎంఆర్‌పి నాయకులు ఎం.రమణ మాట్లాడుతూ న్యాయంగా తమకు రావాల్సిన నష్టపరిహారం కోసం రైతులు పోరాడుతున్నారని తెలియజేశారు. వివిధ సందర్భాలలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. రైతులకు ఇస్తామన్న ఇల్లు ఇవ్వకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లులు ఇచ్చి న్యాయం చేసేవరకు పోరాటం ఆగదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొప్పాక రామకృష్ణ, కొరగంజి సూరిబాబు, కొల్లి బాబ్జీ, వెంకట రమణ, బి.పోతురాజు, కేవీపీఎస్ నాయకులు పైడిరాజు, కే నాగరాజు, ఎస్.పైడితల్లి, ఎస్.దేవుడు, ఎస్.రాజు, అచ్చన్న, యు.అరుణ, సిపిఎం నాయకులు డి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అధికార భాషా అమలు కమిటీ తొలి సమావేశం

విశాలాంధ్ర - గాజువాక : టౌన్ అధికార భాషా అమలు కమిటీ-టాలిక్ (పిఎస్‌యు), విశాఖపట్నం సమావేశం గురువారం ఓ హోటల్‌లో ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో జరిగింది. చైర్మన్ అతుల్ భట్, 2023-24 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన 'రాజభాష గౌరవ్ సమ్మాన్'ను సంబంధిత ప్రభుత్వ రంగ సంస్థల హిందీ అధికారులు, సమన్వయకర్తలకు 'నగర్ రాజభాష సమ్మాన్' ఈ సందర్భంగా అందచేశారు. ప్రతి '3' కేటగిరీలలో మూడు కార్యాలయాలు 1వ, 2వ, 3వ స్థానాలకు గుర్తించారు. కేటగిరీ-1లో హెచ్‌పిసిఎల్-విశాఖ రిఫైనరీ, ఎన్‌టిపిసి సింహాద్రి, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పొందగా, కేటగిరీ-2లో, గెయిల్, హెచ్‌పిసిఎల్-విశాఖ ప్రాంతీయ కార్యాలయం, సెయిల్ - బ్రాంచ్ ట్రాన్స్‌పోర్ట్, షిప్పింగ్ ఆఫీస్ కార్యాలయం పొందగా కేటగిరీ-3లో, ఎమ్మీసీ, హెచ్ పీ సీ ఎల్ ఎల్పిజి ,ఈసీజీసీ (ఎగుమతి క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) 1వ, 2వ 3వ స్థానాలను పొందాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి అతుల్ భట్ మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి గాను భారత హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా ప్రాంతీయ అధికారిక భాషా అవార్డును సాధించినందుకు టోలిక్ (పీస్ యు)విశాఖపట్నంని అభినందించారు. భారత హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, డిప్యూటీ డైరెక్టర్ అనిర్బన్ కుమార్ బిస్వాస్ (అమలు) ఈ సమావేశంలో అధికార భాషా అమలు విషయంలో సభ్య సంస్థలు సాధించిన పురోగతిని సమీక్షించారు. సభ్యుల కార్యాలయాల మొత్తం పనితీరును ప్రశంసించారు. ప్రభుత్వం జారీ చేసిన వివిధ మార్గదర్శకాలను వివరించారు. విశాఖపట్నం ఇంచార్జి డాక్టర్ రితా త్రివేది అందుబాటులో ఉన్న హిందీ శిక్షణ సౌకర్యాల గురించి వివరించి, సభ్య కార్యాలయాల సభ్యులను ఈ శిక్షణా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ సింహాద్రి ప్రాజెక్ట్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా మాట్లాడుతూ హిందీని ప్రచారం చేయడంలో ఆర్ ఐ ఎన్ ఎల్ సీఎండీ అతుల్ భట్ నాయకత్వాన్ని అభినందించారు. సమావేశం లో కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఉత్తర భారతీయులు దక్షిణాది భాషల అధ్యయనంతోనే జాతీయ సమైక్యత

విశాలాంధ్ర - విశాఖపట్నం: త్రిభాష సూత్రం ఈ దేశానికి శ్రేయస్కరమని, హిందీ ప్రాంతీయులు తప్పనిసరిగా ఏదో ఒక దక్షిణ భారతీయ భాషను నేర్చు కోవాలని అప్పుడే జాతీయ సమైక్యత సాధ్యమని పద్మభూషణ్, విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ అన్నారు. ఆ విధంగా ముందడుగు పడనంత వరకు వారికి దక్షిణాది రాష్ట్రాల వారిని హిందీ నేర్చుకోమనే అర్హత ఉండదని హితవు పలికారు. అరవింద్ ఘోష్ - హిందీ అనే అంశంపై డిల్లీలోని యన్ డి యం సి కన్వెన్షన్ హాలులో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ హిందీ సమ్మేళనంను ఆచార్య యార్లగడ్డ గురువారం ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితులలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం భాషల వారికి హిందీని తమ మీద అనవసరంగా రుద్దుతున్నారనే అనుమానాలు ఉన్నాయన్నారు. అయితే ఎవరు ఎన్ని భాషలు నేర్చుకుంటే అది వారికే లాభం తప్ప ఆ భాషకేమి ఒరగదని యార్లగడ్డ వివరించారు. కేంద్ర మంత్రి మేఘవాల్, పార్లమెంటు సభ్యులు సత్యనారాయణ్ జటియా, కె సి త్యాగి, ఆర్ కె సిన్హా అతిథులుగా హాజరయ్యారు. దేశ విదేశాల నుండి 500 మంది ప్రతినిదులు సదస్సులో పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ పనులను పరిశీలించిన వీఎంఆర్డీఏ ఎంసీ

విశాలాంధ్ర - విశాఖ: వీఎంఆర్డీఏ ఇంజనీరింగ్ విభాగం చేపట్టిన పనులను మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిరిపురం జంక్షన్లో నిర్మిస్తున్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జాయింట్ కమిషనర్ వి.రవీంద్ర, కార్యదర్శి డి.కీర్తి, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ రామరాజు, ఏపీయుఐఏఎంఎల్ ప్రతినిధులు, గుత్తేదారు ప్రతినిధి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యాలయ సమావేశ మందిరంలో వీకే పిసిపిఐఆర్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ డైరెక్టర్ శిల్ప, ప్రణాళికాధికారులు సత్యనారాయణమూర్తి, చైతన్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా అవగాహన ప్రచారంను నిర్వహించిన హోండా మోటార్స్

విశాలాంధ్ర - విశాఖపట్నం: ప్రతి వ్యక్తి యొక్క భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అని హోండా మోటర్ సైకిల్ స్కూటర్ ఇండియా(హెచ్ఎంఎస్ఐ) విశ్వసిస్తుంది. రోడ్డు భద్రతపై అవగాహన లక్షలాది మంది పౌరులకు చేరేలా చేసేందుకు, దేశంలోని వివిధ ప్రాంతాలలో తరచూ రోడ్డు భద్రత అవగాహన ప్రచారాలను సంస్థ నిర్వహిస్తోంది. ఆ తరహా మరో ప్రభావవంతమైన అవగాహన ప్రచారంను విశాఖపట్నం నగరంలో నిర్వహించటం ద్వారా రహదారి భద్రత పట్ల తన అంకితభావాన్ని పునరుద్ఘాటించింది. ఈ ముఖ్యమైన కార్యక్రమాన్ని నిర్వహించడంలో అందించిన మద్దతు కోసం కేంద్రీయ విద్యాలయ మరియు సంస్కృతి గ్లోబల్ స్కూల్ అధికారులకు హెచ్ఎంఎస్ఐ కృతజ్ఞతలు తెలియజేసింది.